క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



కాటారం: ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలకు వరంలాంటిది అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, బీఆర్ఎస్ యూత్ సబ్‌డివిజన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అన్నారు. కాటారం మండలంలోని దేవరాంపల్లి, దామెరకుంట, గుమ్మాళ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మాధవికి రూ.12వేలు, మల్ల య్యకు రూ.18వేలు, కంకణాల సాయికుమార్‌కు రూ.18వేల విలువ చేసే చెక్కులు మంజూరు కాగా అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాబు, ఎంపీటీసీలు బండం రాజమణి, బాసాని రవి, నాయకులు ఎల్లయ్య పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పలిమెల: మంథనిలో ఈనెల 16న నిర్వహించనున్న బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు జక్కు రాకేష్, మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో సర్పంచ్‌లతో కలిసి విగ్రహావిష్కరణ సభ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీపీ మండల్ బతికి ఉన్నతకాలం బీసీ కులాల హక్కుల మహనీయుడని, ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బీసీ కులాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సత్యనారాయణ, శ్రీనివాస్, పుష్పలత, రమేష్, నాగయ్య, సత్యం, బీఆర్ఎస్ మండల యూత్ నాయకులు లంగారి రవీందర్, కిష్టయ్య, సడవలి సంతోష్, రంజిత్, బొచ్చు తిరుపతి, మేకల రాజక్క, దస్తగిరి శ్రీనివాస్, సుమంత్, మోహన్, రమేష్, రాజబాపు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి, మేడిగడ్డ బ్యారేజి వద్ద ఎస్సై రాజ్‌కుమార్ సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు అవుతున్న కారణంగా ముందస్తుగా పోలీస్‌లు అలర్ట్ అయ్యారు. దీంతో వాహనాలను తనిఖీ చేసి అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రామన్నపేట: వరంగల్ జెమిని థియేటర్ ఎదుట ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. మట్టెవాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా వెంకటాపూర్ పాలంపేట గ్రామానికి చెందిన రుషిగుంపుల సుధాకర్ శనివారం వాంతులు కడుపునొప్పితో బాధపడుతుండగా కుటుంబీకులు ములుగు ఆస్పత్రికి తీసుకొచ్చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆదివారం అర్ధరాత్రి ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న క్రమంలో రాత్రి ఎవరి చెప్పకుండా ఆస్పత్రి నుంచి సుధాకర్ బయటికి వెళ్లాడు. ఆచూకీ కోసం వెతుకుతున్న క్రమంలో జెమిని థియేటర్ ఎదురుగా పడిఉండగా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



ఎస్ఎస్ తాడ్వాయి: తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన సంఘటన మండల కేంద్రంలోని తాడ్వాయి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రామగోని సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం దాహన సంస్కారాలు నిర్వహించగా మృతుడికి కొడుకులు లేకపోవడంతో కూతురు తలకొరివి పట్టింది.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



ములుగు రూరల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ కల్పన



ములుగు: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రవీణ్

ములుగు రూరల్: కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని సర్పంచ్ గండి కల్పనకుమార్ అన్నారు. సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నలు అమ్ముకొవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్లెల్ల ప్రభాకర్, ఆకుతోట చంద్రమౌళి,ఆనందం, భిక్షపతి, రవి, బాబు, రాకేష్, అనిల్, భాస్కర్, రాజ్‌కుమార్, నిర్వాహకుడు సురేష్, రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ములుగు: జిల్లా కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకుడు బాదం ప్రవీణ్ సోమవారం ప్రారంభించారు. రైతులు తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ తోట తిరుపతి, డైరెక్టర్ వేల్పూరి సత్యనారాయణ, బైకాని సాగర్, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇమ్మడి అశోక్ తదితరులు ఉన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న వైస్‌ఎంపీపీ బొల్లె భాస్కర్



సమావేశానికి హాజరైన మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు

కన్నాయిగూడెం: మండలంలోని నూతన ఎంఈఓ భవనంలో ఎంపీపీ జనగం సమ్మక్క అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మండలంలోని పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరకాలేదు. దీంతో సమావేశాన్ని తూతూమంత్రంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ మాట్లాడుతూ.. కొంత మంది అధికారులు హాజరుకాకపోడంపై అసహనం వ్యక్తం చేశారు. మండలంలో చాలా సమస్యలు ఉన్నాయని అధికారులు చొరవ చూపి పరిష్కరించాలని కోరారు. కాగా, మండల సభకు మహిళా ప్రజాప్రతినిధులకు బదులు వారి భర్తలు హాజరుకావడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. వారు సమావేశాలకు రాకూడదని ప్రభుత్వం నుంచి నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఎంపీడీఓ ఫణీచంద్ర, ఎంపీఓ రామకృష్ణ, సర్పంచ్‌లు ఆలెం ప్రభాకర్, ఉమామహేశ్వరి, డాక్టర్ అభినవ్, ఆర్‌ఐ గణేష్, డీటీ, మిషన్‌భగీరథ ఏఈ నర్సింహాచారి, పీర్ ఏఈ భిక్షపతి, వ్యవసాయ అధికారి, జైసింగ్, ఐకేపీ ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దశాబ్ది బ్రహ్మోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు



లైటింగ్‌తో కళకళలాడుతున్న ఆలయ ప్రాంగణం

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని శ్రీరామాంజనేయస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా దశాబ్ది బ్రహ్మోత్సవాలను ఆలయ చైర్మన్ నరెడ్ల భాస్కర్, సర్పంచ్ మేడబోయిన అశోక్ ఆధ్వర్యంలో అర్చకుడు ముడుంబా రఘునాధ చార్యులు ప్రారంభించారు. సోమవారం రాత్రి 7:30 గంటల నుంచి ఆలయంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, అంకురార్పణ, మంగళాశాసనము పూజలను వేదపండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహక కమిటీ సభ్యులు పోశాల వీరమల్లు, పల్నాటి రమేష్, చింతిరెడ్డి రమణారెడ్డి, ముప్పు పూర్ణేందర్, పల్నాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు. నేడు (మంగళవారం) ఉదయం 8గంటలకు అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణము, నవకలశస్నపనము, హోమము, మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదానం, సాయంత్రం 6గంటలకు సాముహిక అష్టలక్ష్మిపూజలు, కుంకుమార్చనలు, మూలమంత్ర మూర్తిమంత్ర హోమములు నిర్వహించనున్నారు.

రేపు శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం

రేపు (బుధవారం) ఉదయం 8 గంటలకు నిత్యారాధన చతుస్థానార్చన, నిత్యహవనము, మహాపూర్ణాహుతి, తీర్థప్రసాదగోష్టి, మధ్యాహ్నం 12 గంటలకు అంగరంగవైభవంగా శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు రఘునాథచార్యులు తెలిపారు. అనంతరం వెయ్యిమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సన్మానం



సయ్యద్ వహీద్‌ను సన్మానిస్తున్న పీఓ అంకిత్

ఏటూరునాగారం: రెడ్ క్రాస్ డే సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ టైం మెంబర్ ఎండీ అజ్మత్ ఖాన్‌ను, ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో అవసరం ఉన్నవారికి రక్తదానం, అలాగే దాతల సహాయంతో నిరుపేదలకు ఆర్థికంగా సాయం చేస్తున్న సేవలను గుర్తించి బ్లడ్ డోనర్స్ నిర్వాహకుడు సయ్యద్ వహీద్‌ను ఐటీడీఏ పీఓ అంకిత్‌ శాలువాతో సన్మాంచి, బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా పీఓ అంకిత్ మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ ద్వారా ఎంతో మందికి రక్తం అందుతుందని అన్నారు. అలాగే యువత సామజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకోరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ సర్పంచ్ మల్లెల లక్ష్మయ్య, ఖయ్యూమ్ ఖాన్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం..



బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపుతున్న కార్యదర్శులు

ఏటూరునాగారం: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, తాడ్వాయి, వెంకటాపురం సబ్ డివిజన్ మండలాలకు చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నాగారాజు, ప్రవీణ్, సాంభమూర్తి, రాజేందర్, కృష్ణారావు, రమేష్ అన్నారు. సమ్మె 11వ రోజులో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఆరు మండలాలకు చెందిన జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద బతుకమ్మ ఆట పాటలతో వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రొబిషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మె విరమించాలని తమపై ఒత్తిడి తెస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

రాజ్యాంగ గ్రంథాన్ని అందరికీ ఇవ్వాలి



వాజేడు: వినతి పత్రం ఇస్తున్న నాయకులు



ఏటూరునాగారంలో..

వాజేడు: డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ రచించిన భారత దేశ రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతీ పౌరునికి అందివ్వాలని కోరుతూ తహసీల్దార్ సయ్యద్ సర్వర్‌కు డీఎస్‌పీ(ధర్మ సమాజ్ పార్టీ) నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు. రాజ్యాంగాన్ని పౌరులకు ఇస్తే అందులోని విలువలు, హక్కులు అందరికి తెలుస్తాయని కోరారు. రాజ్యాంగం ద్వారా లభించాల్సిన హక్కులను పొందె అవకాశం ఉంటుందన్నారు. రాజ్యాంగంపై ఉప్రత్యేకంగా సామాన్య ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన కల్పించాలని సూచించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో చెన్నంరాజు, ఇల్లెందుల రాజు, అరికెళ్ల సర్వేష్, పవన్, విజయ్, నరేష్, సర్వేష్, మధు, వినోద్ ఉన్నారు.

ఏటూరునాగారం: భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ.. ఈ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యంగం అన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి, రాజు, సతీష్, ప్రశాంత్, సంతోష్, సాయికుమార్, నాని, బన్ని, రాజశేఖర్, సాయివంశీ, విజయ్‌తో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి



మాట్లాడుతున్న నాగరాజు

ములుగు రూరల్: మండలంలోని ఇంచర్ల శివారులో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న నిరుపేదల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గుడిసె వాసుల సంఘం అధ్యక్షుడు నాంపెల్లి నాగరాజు అన్నారు. సోమవారం గుడిసెల వాసులతో జరిగిన సమావేశంలో ఆయన మట్లాడారు. ఇళ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని బతుకు వెళ్లదిస్తుంటే అన్నల పేరు చెపుతూ గుడిసెలకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు వసూల్ చేశారని ఆరోపించారు. ఇంచర్ల శివారులో గుడిసెల వేసుకొని జీవిస్తున్న అర్హులైన కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. మదారపు సరిత, శంకర్, రేష్మ, ప్రియాంక, శిరిష పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి నిఖిల్‌కుమార్

మంగపేట: వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధిలోని కన్నాయిగూడెంలో సోమవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఉన్న 12 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి ముగ్గురు జ్వరపీడితులను గుర్తించి పీహెచ్‌సీకి తరలించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అకాల వర్షాల కారణంగా వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, జిల్లా ప్రోగ్రాం అధికారి సరిత, ఏఎన్ఎం అరుణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిమ్మంపేటలో..

మంగపేట పీహెచ్‌సీ పరిధిలోని తిమ్మంపేటలో పల్లె దావఖాన వైద్యాధికారి గీత ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఇటీవల గ్రామంలో విషజ్వరాలు ప్రబలడంతో అరికట్టేందుకు గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 35 మందికి పరీక్షలు నిర్వహించి ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సంచుల కొరత



కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఏటూరునాగారం: మండలంలోని చిన్నబోయినపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమై వారం రోజులు గడుస్తున్న గోనే సంచులు సకాలం దిగుమతి కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రైతుసంఘం మండల కమిటీ అధ్యక్షుడు వడ్కాపురం సారయ్య ఆరోపించారు. సోమవారం చిన్నబోయిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రం ప్రారంభం తొలి దశలోనే సంచుల కొరత ఏర్పడిందన్నారు. వరసుగా కురుస్తున్న అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యాన్ని రైతులు కాపాడలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా సంచులను సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లెబోయిన నరికర్, జోగయా, శరన్, బాలమనీ, వజీ, పిల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


విధుల్లో చేరాలని నోటీసులు జారీ

మంగపేట: గత నెల 28 నుంచి నివరదిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఈనెల 09న సాయంత్రం 05 గంటల వరకు సమ్మె విరమించి విధుల్లో చేరాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా సోమవారం నోటీసులు జారీ చేసినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. 10 రోజుల నుంచి జేపీఎస్‌లు విధులకు హాజరుకాక పోవడంపై ప్రభుత్వం తాజాగా స్పందించిందన్నారు. సమ్మె విరమించి విధుల్లో చేరాలని స్పష్టం చేస్తు నోటీసులు జారీ చేశారన్నారు. విధుల్లో చేరకుంటే ఉద్యోగాల్లోంచి తొలిగిస్తామని నోటీసులో స్పష్టంగా ఉన్నట్లు తెలిపారు.

కఠినంగా శిక్షించాలి

ములుగు రూరల్(గోవిందరావుపేట): అకారణంగా విలేకర్లను దూషించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు నర్రా రఘువీర్ అన్నారు. సోమవారం మండలంలోని చల్వాయిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పస్రా గ్రామ పంచాయతీలో బొడ్రాయి ప్రతిష్ఠాపన విషయంపై ఇరువర్గాల వారితో ఎస్సై కార్ణకర్‌రావు మాట్లాడుతున్న క్రమంలో పాత్రికేయులు వాసురెడ్డి, కళ్లెం రవిలను అకారణంగా దూషించిన సురేందర్‌పై కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు సామ బుచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి



మాట్లాడుతున్న విక్టర్

మంగపేట: ఎమ్మెల్సీగా గోనె సాల్మన్‌రాజుకు అవకాశం కల్పించాలని ములుగు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు సీఎం కేసీఆర్‌ను కోరారు. మండలంలోని కమలాపురంలో జిల్లా ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ జాన్ విక్టర్ మాట్లాడారు. క్రైస్తవ కమ్యూనిటీ నుంచి మంచి సంబంధాలు కొనసాగిస్తున్న సాల్మన్‌రాజ్‌ను క్రిస్టియన్ ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని కేసీఆర్‌ను కోరుతూ జిల్లాలోని 09 మండలాల కమిటీ సభ్యులు కలిసి ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. యునైటెడ్ క్రిస్టియన్, పాస్టర్స్ జనరల్ సెక్రటరీగా ప్రస్తుతం కొనసాగుతున్న సాల్మన్‌రాజ్ రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల క్రైస్తవ ఐక్యత కోసం అహర్నిషలు శ్రమిస్తున్నారని తెలిపారు. జిల్లా ఫెలోషిప్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కె. ఫీటర్, ట్రెజరర్ ప్రసాద్, అడ్వైజర్ శ్రీనివాస్, ఆధాం, విజయరాజు, కృపానిధి, జోసెఫ్, యాకోబు, అభిషేక్, టైటిస్, ఇమ్మానుయేల్ పాల్గొన్నారు.

హేమాచలుడికి ప్రత్యేక పూజలు

మంగపేట: మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహాస్వామిని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భార్య మంజుల, తల్లి గుణ సుందర్మతో కలిసి ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రావణం సత్యనారాయణ ఆలయ అర్చకులు ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఆలయంలో స్వయంభువు స్వామివారికి గోత్ర నామాలతో ప్రత్యేక అర్చనలు జరిపించారు. స్వామివారి విశిష్టత, ఆలయ పురణాన్ని వివరించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల్లో ఏర్పాట్లు బాగున్నాయని అధికారులు, పూజారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు అయ్యే విధంగా, కమలాపురంలో మూతపడిన బిల్టు ఫ్యాక్టరీ పునర్‌ప్రారంభించాలని, రాజుపేటను మండలం ఏర్పాటు చేసేలా చూడాలని లక్ష్మీనర్సింహాస్వామికి మొక్కుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాఘవాచార్యులు, శేఖర్‌శర్మ, పవన్‌కుమార్ ఆచార్యులు పాల్గొన్నారు.


సభకు తరలిన నాయకులు



ర్యాలీని ప్రారంభిస్తున్న పైడాకుల అశోక్

ములుగు: చలో సరూర్‌నగర్ యువ సంఘర్షణ సభకు జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం తరలివెళ్లాయి. జిల్లా సమన్వయ కమిటీ, కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించగా టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. నిరుద్యోగులకు, విద్యార్థులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. ప్రియాంక గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



వెంకటాపురం(కె): రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని నూగూరు గ్రామ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బీసీ మర్రిగూడెం గ్రామానికి చెందిన కుమార్, సురేష్ అనే ఇద్దరు వ్యక్తులు మండల కేంద్రం నుంచి ఏటూరునగారానికి కారులో వెళ్తున్నారు. కాగా, నూగూరు గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి కారు పల్టీ కొట్టినట్లు తెలిపారు. ఈ ఘనలో కుమార్ చేతికి గాయాలు కావటంతోపాటు సురేష్ వెన్నుపూసకు దెబ్బలు తగిలాయని తెలిపారు. గాయాలపాలైన ఇద్దరిని ఆటోలో వెంకటాపురం ఆస్పత్రి తరలించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.